
# కడుపులోని చల్ల కదలకుండా...




-గంద్రేటి పెంటయ్య

"నమస్కారం, బాబూ!" రెండు చేతులూ జోడించి ఓ వార్న వినయంగా నిలబడ్డాడు గుబురు మీసాల గురవయ్య.

పేపరు చూస్తున్న సూర్యనారాయణ మస్టారు కళ్ళజోడు కళ్ళను పైకెత్తి చూశారు. "ఏం, గురవయ్యా! మీ వెంకడి కీక చదువొచ్చేలా లేదు. ఆరో క్లాసు మరో ఏడు చదివినా ఏడుకి ఎక్కలేకపోయాడు" అన్నారు.

"ఇక నేనేం చెయిగల్ను, బాబూ! రోజూ బడికి పంపుతున్నాను. ప్రయివేటుకీ పంపుతున్నాను. పుస్తకాలకనీ, పెన్నులకనీ పైన లెప్పు డడిగినా లేదనకుండా ఇస్తూనే ఉన్నాను. శ్రద్ధగా చదువుకోరా అని చెవి నిల్లు కట్టుకు మరీ చెబుతున్నాను. అంతకు మించి యేం చేయగలను చెప్పండి!" అన్నాడు గురవయ్య నీరసంగా.

"ప్రతీ ఏడూ మీ వాడి పరీక్షకి డింకీ తప్పడంలేదు. ఈ ఈడులో వాడు కాలేజీలో చదవాల్సింది. నూనూగు మీసా లొస్తున్నాయి. చూస్తున్నావా, లేదా? ఇలాగే మూ డేళ్ళ కో క్లాసు చొప్పున చదువుకుంటూ కూచుంటే, ఆ తర్వాత ఎందుకూ పనికిరాకుండా పోతాడు. అంచేత ఆలస్యం చెయ్యక పొలం పనయినా నేర్పు. అందాకా నీకు సాయంగా ఉండి ఆ తర్వా తయినా దాన్లో స్థిరపడిపోతాడు" అన్నారు సూర్యనారాయణ మస్టారు.

"అలాగే, మస్టారూ! వస్తానయ్యా!" మరోసారి నమస్కరించి వెళ్ళిపోయాడు గురవయ్య.

మర్నాడే కొడుకుని బడి మానెయ్యమన్నాడు గురవయ్య.

కాడి చేతి కిచ్చి పొలానికి పదమన్నాడు. ఎడ్లను కట్టి దున్నమన్నాడు. ఎండలో ఎట్లా దున్నమన్నా వన్నట్టు చూశాడు తండ్రి వంక. చల్లబడ్డాక చేసిపెడతాలే అన్నట్టు చెట్టు కిందికి పోయి చతికిలబడ్డాడు. చల్లబడేదాకా చల్లగా కూచోడమెందుకని కొబ్బరి బొండాలు కొట్టించి తాగాడు. తాటి మింజిలు తెప్పించుకు తిన్నాడు. ఈత మొజ్జు తీయించి నమిలాడు. పాకలోకి పోయి కునుకు తీశాడు. ఆ రోజున పనిమాత్రం ఒక్క మడిలోని వందో వంతయినా ఉండదు. రోజూ అలాగే కష్టపడడానికి అలవాటుపడిపోయాడు.

వెంకడు మనిషి వస్తాదులా ఉన్నా, పనిః మట్టుకు సున్నా. పొలం పనిలో వీసమెత్తు సాయం చేయకపోగా పనిలో ఉన్న వాళ్ళని పిలుస్తూ, వాళ్ళు చేస్తున్న పనిని పాడుచేస్తున్న కొడుకుని చూసి విసుగెత్తిపోయాడు గురవయ్య. వ్యవసా



యానికీ. వెంకడికీ వేల మైళ్ళ దూరమని అర్థంచేసుకున్నా డాఖరికి గురవయ్య.

వ్యవసాయంలో ఫెయిలయిన వెంకడు వ్యాపారంలోనయినా వెలగ్గలడేమోనని గురవయ్య ఆలోచించాడు మళ్ళీ. అదీ చూద్దామని ఊళ్ళో మంచి సెంటరు చూసి కొడుకుచేత కిరాణా కొట్టు పెట్టించాడు. అన్ని రకాల సరకుల్నీ స్టాకు చేసి, అమ్మవలసిన రేట్లను రుక్కు పెట్టింపించి, నడువురా నాయనా అంటూ కొడుకుని కొట్లో కూచోబెట్టాడు. రెండ్రోజులు కొట్లో కూచోబోయేసరికి అదీ వెగటనిపించింది వెంకడికి. కొట్టు తీసింది మొదలు తిరిగి మూసేవరకు కొట్టుకేసి కట్టేసినట్టుండేది వాడికి. అంచేత కొట్టుకొచ్చిన కుర్రాళ్ళను కూచోబెట్టి గంటల తరబడి కబుర్లాడుకుంటూ బేరసారాల భారమంతా పని కుర్రాడిమీద పడేసేవాడు.

చక్కగా కబుర్లు చెప్పే వాళ్ళు దొరికితే చాలు-వాళ్ళతో బాతాఖానీ కొడుతూ ఈ లోకాన్నే మరిచిపోయేవాడు. అమ్మకాని కొచ్చిన జీడిపప్పూ, కిస్మిస్ పళ్ళూ, బిస్కెట్లూ, చాకలెట్లూ మొదలైనవాటిని దవళ్ళు దంచుతూనే ఉండేవి. స్నేహితులుకూడా చేతికి చిక్కినంత తింటూ కూచొనేవారు. అదిగాక రెండు పూట్లా టిఫినూ, టీ లతోపాటు అప్పుడప్పుడు బుడ్లూ, గుడ్లూ కూడా తినమరిగాడు. కొట్లోని సాధక బాధకాలను నలుగురికీ చెబుతూ వస్తువుల కొనుగోలు కష్టమనేవాడు. కొన్నాక తేవడం కూడా తేలికపని కాదనే వాడు. తెచ్చాక అమ్మడం అంత ఈజీ కాదనేవాడు. అమ్మింతర్వాత వాటి అకౌంట్లు చూడ్డం అదే పెద్ద పననేవాడు. ఇన్ని కష్టాలున్న ఈ వ్యాపకం తన కిష్టం లేదనే వాడు తండ్రితో. కొన్నాళ్ళ తర్వాత అతని కిష్టమయినా, నష్టం వచ్చిన కారణంగా కిరాణా కొట్టుకి తలుపులు వేయించి తాళం కప్ప తగిలించేశాడు గురవయ్య. నెత్తినుండి బరువు జారగానే హాయిగా ఊపిరి తీసుకున్నాడు వెంకడు.

ఎదిగిన కొడుకు ఏ వ్యాపకమూ లేకుండా అలా గాలికి తిరగడం గురవయ్య గుండె చెరువయిపోయింది. కిరాణా కొట్టును కూలదోసిన కొడుకు కిళ్ళీ కొట్టునయినా నిలబెట్టగలడేమోనని మళ్ళీ ఆశపడ్డాడు. వీధి మధ్యలో ఒక కొట్టును అద్దెకు అట్టే పెట్టి కొడుకును కూచోబెట్టాడు. పేరుకది కిళ్ళీ కొట్టే అయినా, అమ్మకానికి మట్టుకు అదే పళ్ళ కొట్టు, ఫాన్సీ షాపు, చిల్లర సరకుల సెంటరు అన్నీను. అయితే ఇప్పుడు మళ్ళీ బడ్డీలో కూచున్న వెంకడికి కిరాణా కొట్టే కొంత నయమనిపించింది. అంతా పని కుర్రాడి కొదిలేస్తే కబుర్లు చెప్పుకోడాని క్కావలసినంత టైం దొరికే దప్పుడు. ఇప్పుడు కిళ్ళీ కొట్లో తనొక్కడే కూచోడంవల్ల చేతినిండా పనే. తర్వాత, అంతా చిల్లర పైసల బేరం కావటాన బుర్ర గిర్రున తిరిగేది. స్నేహితులొచ్చి అందినవరకు ఆరగిస్తూ పాన్ దట్టించి, సిగరెట్టు ముట్టించి కబుర్లు చెబుతున్నా బడ్డీలో కూచోవాలంటే పెద్ద చిరాకేసేది. జీడిపప్పూ, కిస్మిస్‌నీ అలవాటుపడ్డ దవడలు ఇప్పుడు పాక్ బడ్డీలోని అరటిపళ్ళూ, కేకులూ, బిస్కెట్లు లాంటి వాటిపైకి మనసును మళ్ళుకున్నాయి. తిక్కరేగినప్పుడు చుక్కేసుకొని చుక్కల్లోకి చూస్తూ కూచుంటూ ఉండేవాడు. కామ్‌గా తిని కూచుందామనుకున్న ప్రాణానికి కిళ్ళీ బడ్డీ నడపడంకూడా కష్టంగానే ఉండేది. రోజంతా అందులోనే నలిగి చావాల్సి వచ్చేది. రొక్కాన్ని లెక్కేసుకోడానిగ్గాని, అరువులను రాసుకోడానిగ్గాని ఓపిక చిక్కక వాటిని నోటిమీద లెక్కించుకునే వాడు. ఫలితంగా కొన్నాళ్ళకి కిళ్ళీబడ్డీ కాళీబడ్డీ అయింది. గల్లాపెట్టి గుడ్లు తేలేసింది. గురవయ్య భోరున ఏడ్చాడు. వెంకడు స్వాతంత్ర్య మహోత్సవాన్ని జరుపుకున్నాడు.

మదుపు లారిపోయిన గురవయ్య కొడుకుని కూచోబెట్టి తినబెట్టే శక్తిలేక వాణ్ణొక వర్క్‌షాపులో పెట్టి బుద్ధిగా పన్నేర్చుకోమన్నాడు. పాపం సుఖం కోసం చూస్తున్న వెంకడి ప్రాణం మళ్ళీ దుఃఖానపడిపోయింది. వర్క్‌షాపులో రోజస్తమానం నడుం విరిగేలా నలిగి చావాల్సి వచ్చేది. వారం రోజుల వర్క్‌షాపు అనుభవం వెంకడికా వ్యాపకం అసంభవమని తెలియజెప్పింది. అప్పటినుండి అక్కడా పని మానేస్తానని గోల పెట్టాడు. వెళ్ళనని మొరాయించే వాణ్ణి తరిమి ప్రయోజనం ఉండదని సరే నన్నాడు గురవయ్య. శిక్ష తగ్గి జైలు నుండి బయటపడిన ఖైదీలా ఊపిరి తీసుకున్నాడు వెంకడు.

దాంతర్వాత కొడుకుని రకరకాల వ్యాపకాల్లో దించి చూశాడు గురవయ్య. హాయిగా తిని తిరగాలని చూసే వెంకడికి ప్రతి పనీ ప్రతిబంధకంగానే



కనబడేది. ఏ పనికీ పనికి రాకుండాపోయిన కొడుకుని ఏమీ చేయలేక ఊరిమీది కొదిలేశాడు గురవయ్య. అప్పటినుండి టైం తప్పకుండా ముప్పూటలా మస్తుగా తింటూ, ఊరి మర్రిచెట్టు అరుగుని అంటిపెట్టుకొని ఊకను దంచుతూ, ఏటినీటితో తిరిగొచ్చే కడవల వంక కళ్ళొదిలిస్తూనో, లేక బడినుండొచ్చే ఆడపిల్లలను అదేపనిగా చూస్తూనో రోజు గడిపే సేవాడు. ఈ వ్యాపకంలేని వ్యాపకం అతడికి బాగా నచ్చింది.

ఏడాదిపాటు అలాగే గడిపేశాడు.

కాని, పనీ పాటా మాని ఊరిమీద తిరుగుతుండే వెంకడి బతుకు ఉన్నట్టుండి ఊరంతా నోరెళ్ళబెట్టుకు చూ సేలా ఒక ఆసక్తిదాయకమైన మలుపు తిరిగే "సింది. అదెలానంటే-

ఆరోజుకి ఎలక్షనెంతో దూరం లేదు. ఏ నాడూ ఆ ఊరి మట్టిని తొక్కని బుచ్చయ్యగారు అందర్నీ ఆశ్చర్యంలో దించేస్తూ ఊడిపడ్డా రావేళ. ఆయ నే ఊరు తిరిగినా, ముందుగా చూ సేది తన పార్టీకి తగిన నేత లెవరన్నా తగుల్తారా అనే. కారు దిగి నరానరి మర్రిచెట్టు దగ్గరికొచ్చిన బుచ్చయ్యగారు మొట్టమొదట అక్కడ అరుగుమీద కూచొని చుట్టూ చేరిన ఊరివాళ్ళను తన మాటలతో కట్టే "సిన వెంకణ్ణే చూశారు. బుర్రమీసాల బుచ్చయ్యగారికి వెంకడిలో కుర్ర బుచ్చయ్యే కనిపించేసరికి ఆయన మురి "సిపోయారు. చక్కని మాటలు చెప్పి లోకుల్ని కిక్కురుమనకుండా కూచోబెట్ట గలిగేవాడే ఊరికి మొనగా డవగలడని ఆయన నమ్మకం. తమ పార్టీలో దూరగల అర్హత వెంకడి ముఖంలో కనిపించి ఆయన ఆలోచనలో పడిపోయారు. వెంకడు తమ పార్టీకి తలపాగాలా వెలిగి పోగలడని అనుకున్నారు. అనుకోవడమే ఆలస్యంగా వెంకణ్ణి భుజం తట్టి పిల్చారు బుచ్చయ్యగారు.

ఇక మన వెంకడి మాట సరేసరి.

కారునుండి తీరిగ్గా దిగిన బుచ్చయ్యగారి మొహంలో రాచ చిహ్నాలు చూశాడు. అప్పుడే ఇ(్రీస్త్రవడిన మల్లెపూవు వంటి ఖద్దరు కల్లీ లాల్చీ, పెరాయి. బానలాంటి కడుపు. దాకలాంటి నోరు. నూనెతో నిగనిగ మెరి సే బట్టతల. ఒత్తయిన పండుమీసం...నాలుగున్నర అడుగుల నిలువున్న బుచ్చయ్యగారు. పుచ్చకాయలా కనిపించారు.

వెంకడు మర్రిచెట్టు నీడలో మఠం వేసుక్కూచొని కబుర్లలోపడి తేలేటప్పుడు మిల్లు బట్టలతో, కుట్టిన టైటు బట్టలు చీకాకు పుట్టిస్తున్నాయి. అవి ఫ్రీగా ఉండక ఒంటిని చెమట చేరడం, ఆ చెమటను పీల్చలేని మిల్లు బట్టలు కంపెక్కించేపేస్తున్నా యనుకున్నాడు. అంచేత తనూ అలా ఖద్దరు కల్లీ లాల్చీ. పెరాయీ వేసుకొని నలుగుర్నీ కూడదీ "సి నాలుగు కబుర్లు చెప్పుకుంటే ఎంతో బాగుణ్ణనుకొని తన్మయంగా బుచ్చయ్యగారిని చూస్తూ కూ .చున్నాడు.

అతడి ముచ్చట తీరడానికి ఆలస్యమేం కాలేదు. కారణం, అప్పటికే అతడు బుచ్చయ్యగారి దృష్టిలో పడిపోయాడు. ఆయన వెంకణ్ణి వెంటేసుకొని వాళ్ళూరు పోయారు. వాడి పేరుని పార్టీ పుస్తకంలో రాయించేశారు కూడాను. వేషాన్ని మార్చేశారు. మోటారు సైకిలు చేతికిచ్చి ఊళ్ళలో షికార్లు తిరగమన్నారు. నలుగురికీ నచ్చజెపుతూ ఓట్లన్నీ తనకూ, తిట్లన్నీ ఎగస్పార్టీకి పడేలా చూడమన్నారు. వాడు మర్చిపోయిన జీడిపప్పూ, బుడ్లూ, గుడ్లూ అన్నీ ఎప్పటిలా సమకూర్చారు.

ఆ వేషం, ఆ వ్యాపకం అన్నీ వెంకడికి లైకవడంతో ఇక దాన్నుండి దాటుకొచ్చేయాలన్న ప్రయత్నం చేయడం మానేశాడు. మోటారు సైకిలు మీద సరదాగా తిరుగుతూ, కనబడిన వాళ్ళేందరితోనూ కబుర్లు చెబుతూ, కాఫీ లిప్పిస్తూ ఆఖర్న 'ఓట్లుమాత్రం బుచ్చయ్యగారికే వెయ్యం'డని చెప్పడమే వెంకడి పని. మాటలకు లొంగని ఘటాలను నోట్లిచ్చి బుట్టలో వేసుకోవడంకూడా వాడిపనే. అంతకన్నా సులువయిన పని ఇంకొకటుంటుందని వెంకడి కనిపించలేదు.

వోట్లు పడ్డానికి ముందు వెంకడు మోటారు సైకిలు టైర్లరిగేలా తిరిగాడు. ట్యూబులు పేల్తున్నాయన్నట్టు కబుర్లు చెప్పాడు. ఏ చిక్కూ రాకుండా ఎలక్షన్లైళ్ళిపోయాయి. మంచి రేటులో ఓట్లు పడ్డాయి బుచ్చయ్యగారికి. ఆయన కల ఫలించింది. కష్టంలేకుండానే ఖరీదయిన కుర్చీని కొట్టేశారు.

అంతే-అక్కణ్ణుండి వెంకడు బుచ్చయ్యగారికి కుడిభుజమయిపోయాడు. ఆ కుడిభుజం చుట్టూ ఎందరో పెద్దమనుషులు తిరగ నారంభించారు. బుర్రమీద జుత్తులేని బుచ్చయ్యగారికన్నా, కుర్రాడయిన వెంకడే వెర్రి ప్రజక్కు మెరుగ్గా కనిపించాడు క్రమంగా. అంచేత వెంకడి చుట్టూ వేలలో, వేలతో తిరుగుతుండేవారు.

•

రోజులు మారుతుండటంతో బుచ్చయ్యగార్ని మించిన పేరొచ్చే "సింది వెంకడికి.

బుచ్చయ్యగారి బృందం నాలుగేళ్ళ కాలం కుర్చీల్లో కూచున్నా వాళ్ళ తగవులు తీర్చుకోవడంతోనే గడిచిపోయింది. కుర్చీల పంపకం ముఖాల్ని చూ "సి జరిగిందని, కుర్చీల్లో కూర్చోదగ్గ వాళ్ళని నిలబెట్టే "సి, వెర్రి వెంగలప్పలను కూచోబెట్టేశారని, తర్వాత కుషన్లు కుర్చీల్లో కూర్చోదగ్గవారికి కర్ర కుర్చీ లివ్వడం, కర్ర కుర్చీలకు గూడా తగనివారిని కుషన్లు కుర్చీల్లో కూర్చోబెట్టేశారని వాళ్ళ గొడవ. వాళ్ళలో లేచిన అసంతృప్తి, అల్లరీ అలజడులకు దారితీ "సి కుర్చీలన్నీ విచ్చిన్నమయి పోయాయి.

వెంకడి కొచ్చిన పేరు ఆ తర్వాతి ఎలక్షన్లలో తిరుపతి కొండంత పరపతిని పెంచి, వాణ్ణొక నేతగా నిలిపి, జనాన్ని తనవైపుకి తిప్పుకునేలా చే "సింది. ఓ నాడు ఓట్లన్నీ వాడి పెట్లోనే పడిపోగా, వెంకడు ఎమ్మెల్యే వెంకడుబాబుగా ప్రకటించబడ్డాడు. ఆ కిక్కుతో చక్కా బూర్లగంపలో కెళ్ళి పడ్డాడు కూడా. అమాయకమంతా ఏకమయి అయిదేళ్ళ కాలం నిలబెట్టుకో నాయనా అంటూ కుషన్ ఛెయిర్లో కూచోబెట్టి గట్టిగా తప్పట్లు కొట్టింది.

వెంకణ్ణి ఈ "సీటు కిరాణా కొట్లోని పీటలా టైటుగా కూర్చోమనలేదు. కిళ్ళీబడ్డీ బల్లలా అల్లరి పెట్టలేదు. వర్క్‌షాపు వర్క్‌లా రెక్క లిరగదీయలేదు. మిగతా వ్యాపకాల్లా దేనికీ ప్రతిబంధకం కాలేదు. ఈ "సీటు వెంకడి "సీటుని రెండింతలు పెరగదీ "సింది. కడుపులో చల్ల కదలకుండా చే "సింది. షికార్లకు కారు నిచ్చింది. బంధుసేవకు ఆస్కారమిచ్చింది. తా పట్టింది బంగారమయి కూర్చుంది. పూరిల్లు ఆకాశహర్మ్యంగా మారింది.

కుషన్ ఛెయిర్లో కూచున్న వెంకడు బాబు ఓ నాడు విలేఖరుల ప్రశ్నల కిచ్చిన జవాబుల సముదాయ సారాంశ మిది-

"ప్రతి మనిషీ ఓ పెద్దమని షవ్వాలంటే చిన్నతనంలోనే చలాకీతనం రావాలి. కబుర్లకన్నా కష్టపడి పనిచేయడం రావాలి. అవన్నీ నాకు కుర్రతనంలోనే అలవడ్డాయి. మాకు దొరికిన మాస్టర్ల కారణంగా, బాగా చదువుకోవాలని ఉన్నా అది సాగలేదు. ఎండలో కాడి పట్టాను. వానలో విత్తులు జల్లాను. మంచులో కంచెలు కట్టాను. కొన్నాళ్ళు వేలలో వ్యాపారం చేశాను. మరి కొన్నాళ్ళు అన్ని రకాల పనులూ నేర్చుకోవాలన్న ఆసక్తితో ఎన్నోచోట్ల పనిచేశాను. ఉన్న ఆ "స్తిని చూసుకోమని మా తండ్రిగారు తల బాదుకొన్నా, ప్రజా సేవయే పరమార్థంగా కనిపించింది నాకు. అది గుర్తించిన ప్రజ నా కీ అవకాశ మిచ్చింది. అవకాశాన్ని వినియోగించుకోవాలన్న తాపత్రయంతో మా తండ్రిగారు కట్టడానికి పూనుకున్న ఇంటిపనికి కనీసం ఓ గంటయినా ప్రత్యేకించలేకపోయాను. ఓ దృష్టాంతంగా నిలబడడమే నా ఆశయం..."

తప్పట్లు-

చుట్టూ ఉన్న బంధువులూ, స్నేహితులూ, పనివాళ్ళూ, పనులున్నవాళ్ళూ, నలుగురితోపాటు నారాయణా అన్నట్టు విలేఖరులూ! ★

అయినా మీ జేబులో ముప్పై మూడు రూపాయిలెవరిక్కొ వాలి? తీశావా? నిజం చెప్పు అని దబాయిస్తున్నారూ? ఇదేం మీ పోలీస్టేషననుకుంటున్నారా?

